



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 17 డిసెంబర్ 2025


### మండల అగ్రనేతలకు కలసిరాని...

# పంచాయతీ ఎన్నికలు

- ⇨ మండలంలో పార్టీ అధ్యక్షుల అంచనాలకు భిన్నంగా ఓటర్ల తీర్పు
- ⇨ బీఆర్ఎస్, బీజేపీ మండల అధ్యక్షులకు నిరాశ
- ⇨ కాంగ్రెస్ మండల అధ్యక్షుడి గ్రామంలో ఘన విజయం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు రాజకీయ సమీకరణాలను తలక్రిందులు చేశాయి.మండల స్థాయి పార్టీ అగ్రనేతలు బలపరిచిన అభ్యర్థులకు ఓటర్లు మొహం తిప్పడంతో ఈ ఎన్నికలు మండల పార్టీ అధ్యక్షులకు కలసిరాని ఎన్నికలుగా మారాయి.

మిగతా 2 లో..

# ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

- ⇨ ఉదయం 7 గంటల నుండి ప్రారంభించాలి.....
- ⇨ రెండు గంటల తరువాతే కౌంటింగ్ ప్రారంభించారు...
- ⇨ సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి.....



**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**

ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి అనిసిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. మంగళవారం కుకునూర్ పల్లి మండలలో జరుగుతున్న 3 వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల-25 ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కుకునూర్పల్లి మండల కేంద్రం లోని కోలా అంజయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్‌లను సందర్శించి పోలింగ్ సిబ్బంది చేపడుతున్న ఏర్పాట్లు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, బ్యాలెట్ పేపర్ల భద్రత వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ, పీఓలు తమకు అందిన పోలింగ్ సామాగ్రిని

మిగతా 2 లో..

## జిల్లాలో మూడవ విడత ఎన్నికలకు ఏర్పాట్లు .




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

2 లో..

### పారిశ్రామిక అభివృద్ధికి బాట

## నిమ్జ్ భూసేకరణకు వేగం

⇨ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య




**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...**

జిల్లాలో అమలవుతున్న ప్రతిష్మాత్మక ప్రాజెక్ట్ నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ జోన్ ( నిమ్జ్)తో పాటు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజీఐసీసి) ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిమ్జ్, రెవెన్యూ, టీజీఐఐసీ

మిగతా 2 లో..

## కామారెడ్డి సరిహద్దుల్లో పెద్దపులి సంచారం



3 లో..

## మండల అగ్రనేతలకు కలసిరాని...
# పంచాయతీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్‌కు ఊరట బీఆర్ఎస్, బీజేపీలకు ఎదురుదెబ్బ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తన స్వగ్రామంలో పార్టీ తరఫున బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఘన విజయం సాధించడం కాంగ్రెస్ శ్రేణులకు ఉత్సాహాన్నిచ్చింది. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తన గ్రామంలో పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓటమి పాలవ్వడం ఆ పార్టీకి నిరాశ కలిగించింది.

***సొంత గ్రామంలోనే బీజేపీకి పరాజయం***

బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు తన సొంత గ్రామంలో పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఓడిపోవడం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. అదేవిధంగా, బీజేపీ మండల అధ్యక్షుడి సతీమణి వార్డు మెంబర్‌గా పోటీ చేయగా సమాన ఓట్లు రావడంతో టాస్ విధానంలో అదృష్టవశాత్తూ విజయం దక్కించుకున్నారు. మండల అగ్రనేతల గ్రామాల్లో ఎవరికీ గెలుపు దక్కలేదుఈసారి గ్రామపంచాయతీ ఎన్నికలలో మండల అగ్రనేతల గ్రామాల్లో పోటీ చేసిన పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఎవరు గెలవకపోవడం విశేషంగా మారింది పార్టీ పదవులు, రాజకీయ పలుకుబడి ఉన్నా ఓటర్లు మాత్రం తమ స్వంత నిర్ణయాలతో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



***ఓటరు మాటే శాసనం నాయకుల లెక్కలు తలక్రిందులు***

చాలా గ్రామాల్లో గతంలో ప్రజాప్రతినిధులుగా ఓ వెలుగు వెలిగిన నాయకులు ఈసారి ఓటమి పాలయ్యారు. నాయకులు చెప్పినట్టు కాకుండా వ్యక్తిగత నమ్మకం, పనితీరును బేరీజు వేసుకుని ఓటర్లు తీర్పు ఇచ్చారని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

***ప్రజాస్వామ్యంలో ఓటరు నాడి ఎవరికీ అందలేదు***

ఈ ఎన్నికల ఫలితాలు ప్రజాస్వామ్యంలో ఓటరు నాడిని ముందుగా అంచనా వేయడం ఎవరి వల్లా కాదన్న సంకేతాలను స్పష్టంగా ఇచ్చాయి.

# ఘనంగా జన్మదిన వేడుకలు



**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని రాయిపల్లి (డి) బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పంచాయతీ 1వ వార్డు మెంబర్ గొల్ల మోహన్ సతీమణి లావణ్య జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకలలో కుటుంబ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# గ్రామాభివృద్ధికి అనునిత్యం శ్రమిస్తా..
## కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ చింతల జయరాములు

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మండలం దాతరపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పనిచేస్తానని గెలిపించినందుకు .గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల్లో సందర్భంగా చింతల జయరాములు మాట్లాడుతూ గ్రామ ప్రజల అభివృద్ధి,పారదర్శక పాలనతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో పరదర్శకంగా వ్యవహారిస్తానని ఈ విజయం తన వ్యక్తిగత గెలుపు కాదని, గ్రామ ప్రజల విశ్వాసానికి ప్రతీక మాత్రమేనని గ్రామ ప్రజల విశ్వాసానికి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికలలో నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్క ఓటర్ మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ కు ధన్యవాదాలు తెలిపిన కాజీపల్లి గ్రామస్తులు

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి గ్రామంలో రెండు కోట్ల 80 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు నిధులు మంజూరుపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 26వ తేదీన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ప్రజా ప్రతినిధులు, గద్దె నరసింహ, సత్యనారాయణ, మాజీ సర్పంచులు , గ్రామ పెద్దలు, మాజీ ఎంపిటిసి భార్గవ్, దండే శ్రవణ్, నాగరాజు, అశోక్, అరికల నరేష్, సురేష్, మాజీ వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

శ్రద్ధగా తనిఖీ చేసి, బ్యాలెట్ పేపర్లు లెక్కబెట్టుకుని ఏవైనా సందేహాలు ఉంటే అక్కడే మాస్టర్ ట్రైనర్లను సంప్రదించాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లకు చేరుకున్న తర్వాత ఫర్నిచర్, బ్యాలెట్ బాక్స్, ఇతర మెటీరియల్‌ను సక్రమంగా అమర్చుకోవాలని సూచించారు. బుధవారం ఉదయం 6 గంటలకే అన్ని సిద్ధం చేసి మాక్‌పోల్ పూర్తి చేసి, ఉదయం 7 గంటలకు ఖచ్చితంగా పోలింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదించాలని, మధ్యాహ్నం 1 వరకు వచ్చిన ఓటర్లకు ఓటు వేసే అవకాశం ఇవ్వాలని చెప్పారు. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమై పారదర్శకంగా జరగాలని సూచించారు.

# జిల్లాలో మూడవ విడత ఎన్నికలకు ఏర్పాట్లు .

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో మూడవ విడత కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద,నారాయణఖేడ్, నిజాంపేట్, న్యాల్కల్, సిర్గాపూర్ మండలాలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు.పోలింగ్ తేదీ : 17.12.2025సమయం : ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటవరకు ఎన్నికలు జరుగనున్నమండలాలు.:08,గ్రామపంచాయతీలు.234,మొత్తం సర్పంచ్ స్థానాలు:234,ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ స్థానాలు :27,ఎన్నికలు జరుగనున్న సర్పంచ్ స్థానాలు.: 207,మొత్తం వార్డ్ స్థానాలు: 1960,సింగిల్ నామినేషన్ : 01 వేసి విత్ డ్రా చేసుకున్న,వార్డులుఏకగ్రీవంగా ఎన్నికైనవార్డు స్థానాలు. : 422,ఎన్నికలు జరుగనున్న వార్డు స్థానాలు.:1537,ఓ టర్లు మొత్తం: 2,25,483,పురుషులు :1,13,019 మహిళలు : 1,12,456ఇతరులు: 08,పోలింగ్ కేంద్రాలు: 1769, పిఓలు: 2477,ఓపిఓలు: 2762,జోన్లు:32,రూట్లు:40,డిస్ట్రిబ్యూషన్:08 సెంటర్లు,మైక్రో అబ్జర్వర్లు :08,వెబ్ క్యాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు: 35,ఓట్లలెక్కింపు:17.12.2025 మధ్యాహ్నం 2 గం. నుంచి ప్రారంభం. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వివరాలు:కల్హేర్ మండలం కల్హేర్ జడ్‌పీహెచ్‌ఎస్ కంగ్టి మండలం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్. రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కళాశాల.మనూర్ మండలంల జడ్‌పీహెచ్ హైస్కూల్.నాగల్ గిద్ద మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల. నిజాంపేట్ మండలం నిజాంపేట్. జడ్‌పీహెచ్‌ఎస్ సిర్గాపూర్ మండలం %-% ఎంపీడీవో కార్యాలయం.న్యాల్కల్ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు రైతు వేదిక

# పారిశ్రామిక అభివృద్ధికి బాట నిమ్జ్ భూసేకరణకు వేగం

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులతో భూసేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు చెల్లించాల్సిన పరిహారం సకాలంలో అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిమ్జ్ ఫేజ్ పరిధిలో మిగిలి ఉన్న భూముల స్వాధీనాన్ని వేగవంతం చేసి, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఐసిడిసి) వెంటనే అప్పగించాలని సూచించారు. ఫేజ్‌లో బర్దిపూర్, యెల్గోయి గ్రామాల్లో కొంత భూమి ఇంకా స్వాధీనం కావాల్సి ఉందని, అలాగే ఫేజ్ పరిధిలోకి వచ్చే హద్నూర్ గ్రామంలోని కొంత భాగాన్ని కూడా ఎన్‌ఐసిడిసి అవసరాల కోసం భూసేకరణ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్‌ఐసిడిసి కు అవసరమైన భూమిలో సుమారు 93 శాతం భూమిని స్వాధీనం చేసుకుని టీజీఐఐసీకి అప్పగించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన భూముల స్వాధీనాన్ని త్వరగా పూర్తి చేసి, ప్రాజెక్టు పురోగతికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. భూసేకరణను వేగంగా పూర్తి చేయడమే కాకుండా రైతులకు తక్షణమే ప్రయోజనం అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, నిమ్జ్ ప్రత్యేక అధికారి విశాలాక్షి, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, నిమ్జ్ డిప్యూటీ తహసీల్దారు ఆనంద్ కుమార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటాం

## ప్రభుత్వం కొన్ని పథకాలు ఎత్తేసి..
## విద్య వైద్యానికి ప్రాధాన్యతనివ్వాలి.
## కాంగ్రెస్ హామీలన్నీ నెరవేరుస్తుంది.
## కల్వకుంటలో కార్యకర్తల చేరికల సభలో..
## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.




**రామాయంపేట ,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ లో కోవర్టుల వల్ల స్థానిక సంస్థల ఎన్నికలలో కొన్ని స్థానాలలో ఓటమి పాలైనట్లు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు.నిజాంపేట మండల పరిధి కల్వకుంట గ్రామంలో మంగళవారం ఏర్పాటైన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పథకాలు ఎత్తేసి విద్య, వైద్యంపై దృష్టి సారించాల్సిందిగా విన్నవించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రతి ఒక్కటి నెరవేరుస్తుందన్నారు. పదేళ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ కుటుంబం దోచుకోవడం, దాచుకోవడమేగా పనిగా పెట్టుకుని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో సంక్షేమ, అభివృద్ధి పనులు చేపడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలను సంక్షేమ పథకాలను అతి త్వరలోనే ప్రారంభిస్తుందన్నారు.రాష్ట్రం అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ,ఉచిత కరెంటు, రైతుబంధు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందన్నారు. కావాలని కాంగ్రెస్ పార్టీలోనే కొందరు కోవర్టు ల మరి టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు మద్దతుగా ఉంటూ పార్టీకి చెడ్డ పేరు తీసుకురావటాన్నీ ఇక ఊరుకోపోమన్నారు. ఎవ్వరు ఎన్ని ఎత్తుగడలేసిన కాంగ్రెస్ పార్టీకి నష్టం జరగదని.. పార్టీలో ఇప్పుడు ఉన్న కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటామని తెలిపారు. అనంతరం కల్వకుంట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిన రంగరాజ కిషన్ కు రామాయంపేట ఉమ్మడి మండల పార్టీ కార్యాలయ బాధ్యతలు అప్పగిస్తున్నామన్నారు.ఇకపై ప్రజలకు ఏదైనా సమస్య ఉన్నట్లయితే రాజా కిషన్ దృష్టికి తెస్తే..సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.అలాగే కల్వకుంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ చింతల స్వామి తో పాటు సుమారు 80 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు,టీపిసిసి కార్యదర్శి సుప్రభాత్ రావు,మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, రాజు, యాదగిరి,రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,భాస్కర్ గౌడ్, రమేష్ రెడ్డి,వెంకటేశం, సరాఫ్ యాదగిరి,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.




# కామారెడ్డి సరిహద్దుల్లో పెద్దపులి సంచారం

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



**రామాయంపేట మేజర్ న్యూస్**

కామారెడ్డి, మెదక్ జిల్లాల సరిహద్దుల్లో పెద్దపులి సంచరిస్తుందని, గ్రామాల్లోని వివిధ పశువులపై దాడులు చేస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారి విద్యాసాగర్ అన్నారు. నిజాంపేట మండలం నస్కల్, నందగోకుల్, చల్మేడ జిల్లా సరిహద్దు గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెద్దపులి ఏ సమయంలోనైనా రావచ్చని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. నిరంతరం ఫారెస్ట్ అధికారులు గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. రాత్రి వేళలో ప్రజలు పొలాల వద్దకు వెళ్లవద్దని సూచించారు.

# ఘనంగా అయ్యప్ప ఆలయ సన్నిధిలో గణపతి హోమం

**రామాయంపేట మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ సన్నిధి ఆవరణలో అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహాగణపతి హోమ కార్యక్రమం చేపట్టారు. లోకకళ్యాణార్థం గ్రామస్తులందరూ అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని గణపతి హోమం చేపట్టామన్నారు. అయ్యప్ప స్వాములు 45 రోజులు కటోర ఉపవాస దీక్షలు చేసి ఆ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆలయానికి రేపు ఇరుముడితో శబరియాత్ర బయలుదేరుతామన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## హుల్గేరా గ్రామ నూతన పాలకవర్గానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందనలు

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని హుల్గేరా గ్రామం రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 14న జరిగిన ఎన్నికల్లో మండలంలోని హుల్గేరా గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన నూతన సర్పంచ్ గోల్ల నర్సింలు ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు కార్యకర్తలు కలిసి మంగళవారం నాడు సంగారెడ్డిలోని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజన ర్సింహ్మ గారి నివాసంలో హుల్గేరా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈయొక్క కార్యక్రమంలో నుతన సర్పంచ్ గొల్ల నర్సింలు ఉప సర్పంచ్ మరియు గ్రామ నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్స్ యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



### బి అర్ ఎస్ పార్టీ పక్షాన గెలుపొందిన సర్పంచులకు సన్మానం చేసిన...

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి....









**దుబ్బాక మేజర్ న్యూస్....**

దుబ్బాక నియోజకవర్గంలో ని దుబ్బాక మిర్ దొడ్డి అక్బర్ పేట భూంపల్లి తొగుట చేగుంట నర్సింగ్ మండల లలో జరిగిన ఇటివల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బి అర్ ఎస్ పక్షాన పార్టీ చేసి విజయం సాధించిన వారితో పాటు పరాజయం పొందిన వారితో మంగళవారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మొదటి రెండు విడతల సర్పంచ్ ఎన్నికలలో మొత్తం 141 గ్రామపంచాయతీ స్థానాలకు గాను బీ ఆర్ ఎస్ పార్టీ 84 స్థానాలు గెలుచుకొని అపూర్వమైన ఘన విజయం సాధించిన సందర్భంగా గెలుపొందిన సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు వార్డు సభ్యులకు దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూగ్రామ స్థాయి నుంచి బీ ఆర్ ఎస్ పార్టీపై ప్రజలు చూపిన విశ్వాసం ఈ ఫలితాల ద్వారా స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధి రైతుల సంక్షేమం పేదల సంక్షేమమే లక్ష్యంగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం పనిచేసిందని అదే నమ్మకంతో ప్రజలు మరోసారి పార్టీకి అండగా నిలిచారని అన్నారు. గెలుపొందిన ప్రజాప్రతినిధులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు.రాబోయే రోజుల్లో కూడా బి ఆర్ ఎస్ పార్టీ గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రజల పక్షాన పోరాడుతుందని ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెబుతారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు బో%శీ%పల్లి మనోహర్ రావు తాజా మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి అనునిత్యం శ్రమిస్తా..

**రామాయంపేట మేజర్ న్యూస్**

## కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ ముత్యాల సరిత మధుసూదన్ రెడ్డి...



గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పనిచేస్తానని వెంకటాపూర్ (కె)గ్రామ సర్పంచ్ ముత్యాల సరిత మధుసూదన్ రెడ్డి, లు అన్నారు.గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల్లో భాగంగా గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సరిత,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పై మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల అభివృద్ధి,పారదర్శక పాలనతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో పరదర్శకంగా వ్యవహారిస్తానని ఈ విజయం తన వ్యక్తిగత గెలుపు కాదని, గ్రామ ప్రజల విశ్వాసానికి ప్రతీక మాత్రమేనని గ్రామ ప్రజల విశ్వాసానికి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికలలో నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్క ఓటర్ మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రామాయంపేట అయ్యప్ప ఆలయ.. ప్రథమ పుష్కర ఉత్సవాలకు రావాలని..మాజీ ఎమ్మెల్యేలకు ఆహ్వానం.



**రామాయంపేట,మేజర్ న్యూస్:**

రామాయంపేటలో ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న అయ్యప్ప ఆలయ ప్రథమ పుష్కర ఉత్సవాలకు రావాలని మాజీ ఎమ్మెల్యే లు మైనంపల్లి హనుమంతరావు,పద్మ దేవేందర్ రెడ్డిలకు గురు స్వాముల మంగళవారం ఆహ్వాన పత్రికలు ఇచ్చారు. గురు స్వామి మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,నగేష్ స్వామి నేతృత్వంలో కొంపెల్లిలోని ఆయన స్వగృహానికి వెళ్లి ఆహ్వానించడం జరిగింది.దీనిలో అయ్యప్ప స్వాములు దోమకొండ శ్రీనివాస్, మంగలి బాలు,ఎనిశెట్టి శ్రీకాంత్ లు ఉన్నారు.అలాగే మాజీ బి.ఆర్.ఎస్ మెదక్ ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి లకు ఆహ్వాన పత్రికలు ఇచ్చారు.





# గ్రామ చరిత్రలో సరికొత్త రికార్డు

## 12 వార్డుల్లో 12 వార్డుల ఘనవిజయం సాధించిన తొగర్‌పల్లి ప్రజలు

## కొండాపూర్ మండలంలోనే అత్యధిక ఓట్ల మెజార్టీతో దివ్యవాణి ప్రశాంత్ గౌడ్‌కు అపూర్వ విజయం

## తండ్రి కలను నెరవేర్చిన కొడుకు ప్రజల ఆశలను అనుగుణంగా పనిచేస్తాం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

తొగర్‌పల్లి గ్రామ చరిత్రలో తొలిసారిగా 12 వార్డులకు గాను 12 వార్డులలో సంపూర్ణ విజయం సాధించి కొత్త చరిత్ర సృష్టించింది. కొండాపూర్ మండలంలోనే అత్యధిక ఓట్ల మెజార్టీతో సర్పంచ్‌గా దివ్యవాణి ప్రశాంత్ గౌడ్ ఘనవిజయం సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**13 ఏళ్ల క్రితం తండ్రి అకాల మరణం మిగిలిన కోరిక**

ప్రశాంత్ గౌడ్ తండ్రి, స్వర్గీయ గౌండ్ల నాగభూషణం గౌడ్ 13 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. ఆయన అప్పట్లో ఎం ఆర్‌ఎఫ్ యూనియన్ లీడర్‌గా, జిల్లా కార్మిక విభాగంలో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా గుర్తింపు పొందారు.గ్రామానికి సర్పంచ్‌గా సేవ చేయాలన్న కోరిక ఆయన హృదయంలో ఉండగా, ఆ కల నెరవేరకుండానే ఆయన కన్నుమూశారు.

**పల్లె సేవే లక్ష్యంగా ముందడుగు**

తండ్రి ఆశయాలను ఆదర్శంగా తీసుకున్న ప్రశాంత్ గౌడ్ గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందారు. రోడ్లు, పారిశుధ్యం, పేదల సమస్యల పరిష్కారం, యువతకు అవకాశాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

**సేవా సంప్రదాయం కొనసాగించిన కుటుంబం**

ప్రశాంత్ గౌడ్ తల్లి అనిత నాగభూషణం గౌడ్ గ్రామ పంచాయతీ సభ్యులుగా పనిచేశారు. దంపతులు ఇద్దరూ పంచాయతీ మెంబర్లుగా గ్రామ అభివృద్ధికి సేవలందించడం విశేషం. ఈ కుటుంబానికి సేవా నేపథ్యం ఉండటమే ప్రజల విశ్వాసానికి ప్రధాన కారణంగా నిలిచింది

ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు ఈ సందర్భంగా ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ,"గ్రామ ప్రజలు నాపై చూపిన అపార విశ్వాసానికి రుణపడి ఉంటాను. పెద్దల ఆశీస్సులు, యువత ఉత్సాహంతో అందరినీ కలుపుకొని తొగర్‌పల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను. ఇది నా తండ్రి కల, ఇప్పుడు నా బాధ్యత" అని అన్నారు.తండ్రి కోరిక నెరవేర్చిన కొడుకుగా నిలిచిన ప్రశాంత్ గౌడ్ విజయం

# మంజీరా పరివాహక ప్రాంతంలో ఫిఫ్త్ ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేయాలి

## రైల్వే సదరసమితి అధ్యక్షులు గంగాజోగినాథ్



**అందోల్ మేజర్ న్యూస్:**

అందోల్ లోని మంజీర పరివాహక ప్రాంతంలో ఫిఫ్త్ ఫ్యూచర్ సిటీ కారిడార్ ఏర్పాటు చేయాలని రైల్వే సాధన సమితి చైర్మన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా జగినాథ్ అన్నారు. మంగళవారం జోగిపేటలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆల్ పార్టీస్ మీటింగ్ ఏర్పాటు చేశారు.ఇందులో ఆయన మాట్లాడుతూ ఎన్ హెచ్ 161 కలుపుతూ మంజీరా పరివాహక ప్రాంతంలో ఉన్న వందలాది ఎకరాల భూమిని దృష్టిలో ఉంచుకొని అక్కడ ఐటిసిటీ కారిడార్లను ఫ్యూచర్ సిటీకి ప్లాన్ చేయాలని ఆయన తెలిపారు. దీనికి అనువైన స్థలం మా ప్రాంతంలో ఉందని హైదరాబాద్కు దగ్గరలో ఉన్నందున ఈ కంపెనీలకు సౌకర్యం సులభం అవుతుందని తెలిపారు. అందులో తొందరలోనే త్రిబుల్ ఆర్ అవుతున్నందున, ఐటీ ఫ్యూచర్ సిటీకి ఇంకా ఎంతో అనువుగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై ఇప్పటి కె కేంద్ర మంత్రులైన అమిత్ షా, పీయూష్ గోయల్, అశ్విన్ వైష్ణవ్ , కిషన్ రెడ్డి రఘునందన్ రావు లకు వినతి పత్రాలు అందజేశామన్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయంలో, మంత్రి శ్రీధర్ బాబు లకు వినతి పత్రాలు అందజేశామన్నారు, దీనివల్ల ఇక్కడి ప్రాంత ప్రజలకు లక్షల మందికి ఉద్యోగ అవకాశా లభిస్తాయి అన్నారు. అలాగే భూములకు విలువ వస్తుందని, ఒక రైతుకు నాలుగు ఎకరాల్లో రెండు ఎకరాలు పోయిన ఇంకా రెండు ఎకరాలు సులభంగా డిమాండ్ పెరుగుతుంది అన్నారు. దీనికి అన్ని పార్టీల నాయకులు మద్దతు పలకాలని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డికి హైదరాబాద్ పరివాహక ఫీచర్ సిటీ లు ఏర్పాటు చేయాలని ఉద్దేశం ఉందని అది మన ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ఆయన ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి (టిఆర్ఎస్) ప్రభాకర్ గౌడ్( బిజెపి) మాజీ ఎంపీపీ (రామా గౌడ్) టిఆర్ఎస్ లు మాట్లాడుతు, ఇంత మంచి ఆలోచన కలిగిన విషయాన్ని అన్ని పార్టీలు ఏకీభవించి రాష్ట్ర, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఫిఫ్త్ కారిడార్ ఓపెన్ అయితే ఆందోల్ జోగిపేట అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ బిక్షపతి, స్థానిక మాజీ కోఆప్షన్ సభ్యుడు ఫైజల్, బిజెపి నాయకులు ప్రభాకర్ గౌడ్, ప్రభాత్, లు పాల్గొన్నారు

# అశీర్వాదించారు..! సేవకునిగా పనిచేస్తా..!

## ప్రజా తీర్పు గౌరవిస్తా.. అందుబాటులో ఉంటా.! గ్రామ సర్పంచ్ గా బంటు విద్యా సాగర్ విజయం



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలోని చింతల్ గట్టు గ్రామ సర్పంచ్ గా బంటు విద్యా సాగర్ ఘన విజయం సాధించారు. ఈ విజయం అనంతరం ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తమకు 5 సంవత్సరాల పాటు గ్రామానికి సేవ చేసేందుకు అవకాశం కల్పించిన గ్రామ ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టమని, గ్రామస్థులతో కలిసి ప్రతి ఒక్కరం సేవ భావంతో కలిసి మెలసి ఉండాలని మీ ముందుకు మీ బిడ్డగా గ్రామ సర్పంచ్ గా ఆవకాశం కల్పించి నందుకు సైనికుడిగా పని చేస్తానని పేర్కొన్నారు. జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎ. చంద్రశేఖర్, ఎంపి. సురేష్ షెట్కార్ ల సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘించరాదు

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

## పోలీస్ కమీషనర్...... విజయ్ కుమార్...



ఎన్నికల నియమావళి నిబంధనలకు విరుద్ధంగా విజయోత్సవ ప్రక్రియలో పటాకులు కాల్చరాదని పోలీస్ కమీషనర్ విజయ్ కుమార్ మంగళ వారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.విజయం సాధించిన తర్వాత అనుమతి లేని ర్యాలీలు నిర్వహిం చరాదన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారుల పనికి ఆటంకం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. మొదటి దశ ఎన్నికల రోజున ఎన్నికల నియమావళిని ఉల్లంఘనలకు పాల్పడినవారిపై 20 కేసులు,రెండవ దశ ఎన్నికల రోజున ఎన్నికల నియమావళిని ఉల్లంఘనలకు 13 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మూడవ దశ ఎన్నికలు జరుగుతున్న మండ లంలో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉన్నందున, ఒకే చోట ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడడానికి అనుమతి లేదన్నారు.

# రామయంపేట పట్టణ..కాంగ్రెస్ అధ్యక్షుడిగా చింతల స్వామి.

**రామాయంపేట, మేజర్ న్యూస్:**



రామాయంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చింతల స్వామి మంగళవారం నియమితులయ్యారు. ఈ మేరకు నిజాంపేట మండల పరిధి కల్వకుంటలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రకటించారు.ఈ సందర్భంగా పార్టీ వాదులు ఈ సాయంత్రం స్వామి ఎన్నిక హర్షిస్తూ పట్టణంలో టపాసులు పేల్చారు.

## నేడు జరిగే పోలింగ్ కు ఏర్పాటు పూర్తి. పదర ఎంపీఓ హనుమంత్ నాయక్.




**పదర. సూర్యన్యూస్:** నేడు బుధవారం నాడు జరిగే స్థానిక ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పదర ఎంపీ ఓ హనుమంత్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదర మండలంలో మొత్తం 10 గ్రామ పంచాయతీలు ఉండగా జ్యోతి నాయక్ తాండ. గానుగపెంట గ్రామపంచాయతీలు ఏకగ్రీవమైనట్లు ఆయన అన్నారు. ప్రస్తుతం 8 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు 75 పోలింగ్ కేంద్రాలు 92 మంది పి ఓ లు. 150 మంది ఓపిఓలు. నలుగురు జోనల్ ఆఫీసర్‌లు నలుగురు రూటు ఆఫీసర్లు. ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎన్నికల అధికారులు. సిబ్బంది తమ తమకు కేటాయించిన గ్రామపంచాయతీలకు ఎన్నికల మెటీరియల్ తో వాహనాలల్లో పంపించడం జరిగిందని ఎంపీ ఓ హనుమంతు నాయక్ తెలిపారు. ఈ ఎన్నికల్లో 7 వేల 9 వందల 42 మంది పురుషులు. 7 వేల 9 వందల మూడు మంది మహిళలు తమ తమ ఓటు హక్కును వినియోగించు కోను న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య. సూపరిండెంట్ జగదీశ్వర్. ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పాలెం డిగ్రీ కళాశాలలో ఘనంగా గణిత దినోత్సవ వారోత్సవాలు




**బిజినపల్లి సూర్య న్యూస్ :** మండలం పాలెం లోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల లో గణితశాస్త్ర అధ్యాపకులు ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు ఆధ్వర్యంలో గణితశాస్త్ర దినోత్సవం పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గణిత విభాగం ఆధ్వర్యంలో వివిధ రకాల వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నారు. అందులో భాగంగా మంగళవారం పోస్టర్ ప్రజెంటేషన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12 మంది విద్యార్థులు విభిన్న భావాలతో కూడిన చిత్రాలను చిత్రీకరించి ప్రజెంటేషన్ ను చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ దీని ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చని అన్నారు. ఈ వారోత్సవాల్లో మెంటల్ ఎబిలిటీ టెస్ట్, పోస్టర్ ప్రజెంటేషన్, గణిత శాస్త్రం పై ఉపన్యాస పోటీలు, గణిత శాస్త్ర రంగోలి, గణిత శాస్త్ర స్కాలర్ షిప్ టెస్టు, గ్రూప్ డిస్కషన్, మ్యాథమెటిక్స్ సెలబ్రేషన్ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 20 వరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుష్మ, అధ్యాపకులు నాగరాజు, శివ, రాధ కుమారి, స్వప్న వెంకటేష్ పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఉప్పునుంతల మండలంలోని గ్రామాల్లో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. సమస్యాత్మకంగా గుర్తించిన గ్రామాల్లో టీజీఎస్పీ బెటాలియన్‌తో కలిసి పోలీస్ ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా మర్రిపల్లి గ్రామంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా జరగాలనే ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు ప్రజలను కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాసులు, సీఐ నాగరాజు, ఎస్సై వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లాలో నిర్వహించనున్న చివరి దశ గ్రామ సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**







**అచ్చంపేట సూర్య న్యూస్ :** జిల్లాలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని చివరి దశ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావల సంతోష్ అన్నారు మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేటలో ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సామాగ్రి పంపిణీ, భద్రత ఏర్పాట్ల సమీక్ష, రవాణా మరియు మైక్రో అబ్జర్వర్లకు సూచనలు, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్, మంగళవారం అచ్చంపేట మండల కేంద్రంలోని బర్కతుల్ల ఫంక్షన్ హాల్లో మూడోవ విడత ఎన్నికల సిబ్బందికి సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఆయన పరిశీలించి, సామగ్రి పంపిణీ ప్రక్రియ సక్రమంగా సాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని, ఎన్నికల సిబ్బంది లతో మాట్లాడి పలు సూచనలు చేశారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలి పారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు, డిస్ట్రిబ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయే దారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బంది అందరూ ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, విధులకు హాజరై ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేస్తేనే స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు సాధ్యమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.

## అనుమతులు లేకుండానే హరితహారం చెట్ల తొలగింపు

**- శ్రీశైలం-హైదరాబాద్ హైవేపై పెట్రోల్ బంక్ యజమాన్యం నిర్వాకం - పంచాయతీరాజ్ శాఖ నిశ్శబ్దం**

**ఉప్పునుంతల సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలం వెల్టూరు పరిధిలోని శ్రీశైలం%-%హైదరాబాద్ నేషనల్ హైవే పై నూతనంగా నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద చెట్లను తొలగించే దుస్థితి నెలకొంది. గత సంవత్సరాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్డు వెంట నాటిన మొక్కలు పెద్దవిగా పెరిగిన నేపథ్యంలో, బంక్ యాజమాన్యం జెసిబి సహాయంతో మంగళవారం సుమారు 50 చెట్లను రోడ్డు పక్కల నుంచి తొలగించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక గ్రామపంచాయతీ లేదా మండల అధికారుల నుంచి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండా చెట్లను తొలగించడం పర్యావరణానికి తీరని నష్టం కలిగిస్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనంతో నాటిన హరితహారం మొక్కలను నిర్మాణాల పేరుతో తొలగించడం ప్రజాధనానికి గండి కొట్టడమేనని విమర్శిస్తున్నారు. ఒక చెట్టు పెంచితే పర్యావరణం కాపాడబడుతుందనే అవగాహన ఉన్నప్పటికీ, వాటినే తొలగించడం ద్వారా ప్రకృతిపై నిర్లక్ష్య వైఖరి చూపుతున్నారని పలువురు మండిపడ్డారు. ఈ ఘటనపై గ్రామపంచాయతీ, మండల అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని, నేషనల్ హైవేపై ఇలాంటి చర్యలు బట్టబయలవుతున్నాయని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ అంశంపై స్పందించిన బంక్ నిర్వాహకులు నేషనల్ హైవే అధికారుల నుంచి



చెట్లు తొలగించేందుకు అనుమతులు తీసుకున్నామని చెబుతున్నారు. అయితే, అనుమతి పత్రాలు చూపాలని కోరగా పర్మిషన్ పత్రాలు సమర్పించకపోవడంతో, అనుమతులు లేనట్టే ఈ చర్యలు చేపట్టినట్లు బట్టబయలవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత శాఖలు వెంటనే స్పందించి, చెట్ల తొలగింపుకు ఉన్న అనుమతులపై స్పష్టత ఇవ్వాలని, పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

**- ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.**

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 5 మండలాల( ఉట్కూరు, మక్తల్ ,మాగనూరు, కృష్ణా, నర్వ)పరిధిలో సర్పంచ్ స్థానాలకు, వార్డ్ మెంబర్ స్థానాలకు మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలలో పిఓ, ఓపిఓ లతో ఎన్నికలను నిర్వహిస్తున్నామన్నారు భద్రత, మౌలిక సదుపాయాలు, శాంతియుత వాతావరణం కోసం అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటల నుండి. మధ్యాహ్నం 1గంట వరకే జరుగుతుందని కాబట్టి ఓటర్లు నిర్దేశించిన సమయంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం సరిగ్గా 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఆమె తెలిపారు.

# మల్కాజిగిరిలో ఏ ప్రాతిపదికన డివిజన్‌లను విభజించారు...? : బీజేపీ

- అస్తవ్యస్తంగా డిలిమిటేషన్...ఇకనైనా సవరించాలి
- మౌలాలి, ఆనంద్ బాగ్ డివిజన్‌లు ఎందుకు విభజించ లేదు...?
- డివిజన్ ల విభజన , కొత్తవి ఏర్పాటు అధికార పార్టీకి తొత్తులుగా మారొద్దు
- మార్పులు చేయక పోతే ఆందోళనలు ఉధృతం
- మల్కాజిగిరి సర్కిల్ అధికారులకు బీజేపీ నేతల హెచ్చరిక






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరిలో డివిజన్ ల విభజన ఏ ప్రాతిపదికన చేశారో తెలియటం లేదని, జనాభా ప్రాతిపదికన విభజించారా..? తెలపాలని మల్కాజిగిరి బీజేపీ పార్టీ నాయకులు ప్రశ్నించారు.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధి లోని డివిజన్ ల విభజనకు సంబంధించిన గెజిట్లను విడుదల చేసిన నేపథ్యంలో మల్కా జిగిరి నియోజక వర్గంలోని కొన్ని వార్డుల భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని డివిజన్ హద్దుల్లో తగిన మార్పులు, చేర్పులు చేయాలని మల్కాజిగిరి బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ నాయకులు జిహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానా ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ,

మల్కాజిగిరిలోని అఖిల పక్ష పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయకుండా, ఎటువం టి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అధి కారులు డివిజన్ లను తమ ఇష్టం వచ్చిన ట్లుగా విభజించారని విమర్శించారు. ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా ఏకపక్ష నిర్ణయంతో మల్కాజిగిరిలో డివిజన్ ల విభజన, మార్పులు, చేర్పులు చేశారని భారతీయ జనతా పార్టీ భావిస్తుందన్నారు. డివిజన్ సరిహద్దులు ఎక్కడి నుండి ఎక్కడి వరకు ఎండ్ అవుతుందో వివరించలేదన్నారు. ఏ ప్రాతిపదికన డివిజన్ లు విభజించారో తెలియటం లేదన్నారు. జనాభా ప్రాతిపదికన విభజించారా ? రోడ్డు సరిహద్దులను చూసి విభజించారా ? రైల్వే ట్రాక్ ను అనుసరిం చారో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 55 వేల పై చిలుకు జనాభా ఉన్న మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లను ఎందుకు విభజించ లేదని వారు ప్రశ్నించారు. మల్కాజిగిరి డివిజన్ లో కేవలం 40 వేల జనాభా మాత్రమే ఉంటే, ఈ డివిజన్ ను నాలుగు ముక్కలు చేసి, దీని లోని కాలనీలను ఇతర డివిజన్ లలో ఎందు కు కలిపారని బీజేపీ నాయకులు ప్రశ్నించా రు. అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల డివిజన్ లలో అభివృద్ధి కుంటు పడిపోయి అవకాశం ఉందని మల్కాజిగిరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ మీ నిర్ణయాన్ని ఖండిస్తుందన్నారు. ఇకనైనా అధికారులు చేసిన తప్పులను సరిదిద్దుకుని, డివిజన్ లన్ని సమానంగా విభజన చేసి, కొత్త డివిజన్ ల ఏర్పాటు, పేర్లు నమోదుకు తగు చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు సూచించారు. లేని పక్షంలో బీజేపీ పార్టీ ఈ విషయంలో ఉద్యమిస్తుందని వారు హెచ్చ రించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీహెచ్ఎంసీ డిలిమిటేషన్ కో కన్వీనర్ భాను ప్రకాష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. శ్రీని వాస్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు ఆర్ కె శ్రీనివాస్, వాసంశెట్టి శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ రమేష్ గౌడ్, కోశాధికారి జీడి. బాల చందర్ గౌడ్, సీనియర్ నాయకులు ప్రియతం రామ క్రిష్ణ, గౌలీకర్ ఆనంద్, నరహరి తేజ, అడ్వకేట్ ప్రసన్న కుమారి, గణ, ధనుంజయ, మేకల మోహన్ యాదవ్, బక్క నాగరాజు, రాందాసు ధనరాజ్, అంజలి, కిరణ్, లవ, సుదర్శిని, అనిల్ గుప్తా, భరత్ తదితరులు పాల్గొన్నారు



స్వర రంజని సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సరిగమలు గలగలలు – సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభలో జరిగింది. ఏ. సౌమిత్రి ( వ్యవస్థాపక అధ్యక్షులు) ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. లక్ష్మీ శాంతి ఆర్. జ్యోతి శారద లీజీ రాణి మధుసూధన్ రావు శ్రీనివాసులు రవి మన్యు – పాటలు పాడారుసింగర్స్ ను సత్కరించారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్




టీజీఎస్పీడీసీఎల్ అధికారులు బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా పాపిరెడ్డి నగర్ లోని పలు వీధులలో స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె కేబులింగ్ వంటి వాటిని పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామని డిఈ జన ప్రియ, ఏఇ పీరు నాయక్ లు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి తిరిగి తెలియజేశారు. కార్యక్రమంలో లైన్ మెన్ లు తులసీ రామ్,మణికంఠ లతో పాటు సీనియర్ నాయకులు వావిల్ల బుగ్గయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, శ్రీకాంత్, రాములు, సునీల్ ఇతరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో ఎస్పీ బాలు విగ్రహానికి పాలాభిషేకం



హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : న్యూ ఢిల్లీ తెలంగాణ భవన్ లో గాయకుడు ఎస్ పి బాలు విగ్రహానికి సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గౌంటి కుమార్ చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ రవీంద్ర భారతిలో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఆవిష్కరణ చేయడం తెలుగువారికి గర్వకారణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ నేషనల్ ప్రెసిడెంట్ లాక వెంగారావు యాదవ్ , మత్త సురేష్ యాదవ్ , దుర్గ బాబు, పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా.. వెంకటేశ్వర కాలనీ ముఖ ద్వారం ప్రారంభోత్సవం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ ముఖద్వారం ప్రారంభోత్సవం సోమవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా హజరై కాలనీ వాసులు, వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ విరాళం అందజేశారు. వేదపండి తులు ఆశీర్వాదం నడుమ, కాలనీవాసులు కార్పొరేటర్ ను పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. కాలనీ అభివృద్ధికి, ఆలయాల పురోభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహయ సహకారం ఉంటుందని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, మూర్తి, బాలాజీ, మౌలాలి ఆస్థాన అర్చకుడు నాగరాజు, స్వామి, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టాలి : నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నేత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కొత్త ఏడాది 2026లో ఎప్పుడైనా గ్రేటర్ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నం దునా, మీరంతా ఇప్పటి నుంచే ప్రజాక్షేత్రంలో ఉండి కాంగ్రెస్ ప్రభు త్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని బీఆర్ఎస్ నేత, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ సూచించారు. మల్కాజిగిరి నియో జకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆయన ను కలిశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో ఏర్పడిన కొత్త డివిజన్ లు, పాత డివిజన్ల విభజనపై చర్చిం చారు. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే మీరంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. 2026. కొత్త ఏడాది జరగ బోయే గ్రేటర్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే మల్కాజిగిరి నియోజకవర్గంలో విజయం సాధించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. మల్కాజిగిరిలోని అన్ని డివిజన్ లలో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ సాధించేందుకు మీరు అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు, అలీ, వంశీ ముదిరాజ్,గుత్తి చందూ, సిలుముల కిరణ్, మదన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు

## సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్ సి.వి. రామన్ అంతర్జాతీయ ఒలింపియాడ్ టాలెంట్ పరీక్ష







ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ సి.వి. రామన్ ఒలింపియాడ్ టాలెంట్ పరీక్ష ఈ ఏడాది కూడా విజయవంతంగా జరిగింది. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. భారత్‌లోని సుమారు 730 పరీక్షా కేంద్రాల నుంచి దాదాపు 90 వేల మంది విద్యార్థులు ఈ ఒలింపియాడ్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల్లోని మేధస్సు, సృజనాత్మకతను వెలికి తీసి, పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో సుచిరిండియా ఫౌండేషన్ గత 30 ఏళ్లుగా ప్రతి సంవత్సరం ఈ ఒలింపియాడ్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు లయన్ డాక్టర్ వై. కిరణ్ తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థుల్లో పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, మెమెంటోలు, నగదు పురస్కారాలు మరియు సర్టిఫికేట్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ముందు వరుసలో నిలిచిన విద్యార్థులకు 'యంగ్ జీనియస్' అవార్డులను ఫిబ్రవరి 3న హైదరాబాద్ నాంపల్లిలోని రవీంద్రభారతిలో ఘనంగా ప్రదానం చేయనున్నట్లు డాక్టర్ వై. కిరణ్ తెలిపారు. సర్ సి.వి. రామన్ ఒలింపియాడ్ పరీక్షకు హాజరైన విద్యార్థులందరికీ, అలాగే విద్యార్థులను పరీక్షకు ప్రోత్సహించిన విద్యా సంస్థలకు సుచిరిండియా ఫౌండేషన్ చైర్మన్ లయన్ డాక్టర్ వై. కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ఇగానెఫ్రోపతి ఇక శిక్ష కాదు యువతకు కొత్త ఆశలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఒకప్పుడు అనిశ్చితి, పరిమిత చికిత్సలతో కూడిన మూత్రపిండాల వ్యాధిగా భావించిన ఇగానెఫ్రోపతి ఇప్పుడు సమర్థవంతంగా నియంత్రించగలిగే స్థాయికి చేరిందని అపోలో హాస్పిటల్స్, జూబ్లీహిల్స్‌కు చెందిన కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా. సీరపాణి గోపాలుని తెలిపారు. వైద్య పరిశోధనల్లో వచ్చిన కీలక పురోగతి, ఆధునిక చికిత్సల వల్ల ఈ వ్యాధితో బాధపడుతున్న యువతకు కొత్త ఆశలు కలుగుతున్నాయని అన్నారు. ఉత్పాదక వయసులో ఉన్న యువకులను ఎక్కువగా ప్రభావితం చేసే ఈ వ్యాధి, భారతదేశంలో కిడ్నీ బయాప్సీ చేయించుకునే యువతలో ప్రధాన కారణాల్లో ఒకటిగా గుర్తించబడుతోంది. ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు లేకపోవడం దీని ప్రధాన సవాల్. సాధారణ మూత్ర పరీక్షల్లో రక్తం లేదా ప్రోటీన్ కనిపించడమే తొలి సంకేతం .ఆలస్యంగా వైద్య పరీక్షలు చేయించుకుంటే అప్పటికే కిడ్నీలకు శాశ్వత నష్టం కలిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవలి పరిశోధనలు మూత్రంలో ప్రోటీన్ లీకేజీ (ప్రోటీన్యూరియా) కేవలం లక్షణం మాత్రమే కాకుండా కిడ్నీ నష్టాన్ని పెంచే ప్రధాన కారణమని వెల్లడించాయి. "ముందు రోజుల్లో రోజుకు ఒక గ్రాము లోపు ప్రోటీన్ ఉంటే సరిపోతుందని భావించేవాళ్లం. ఇప్పుడు 0.4 గ్రాములకంటే ఎక్కువ ఉన్నా వ్యాధి ముందుకు సాగుతుందని తెలుసుకున్నాం. ఈ స్థాయికి కంటే తక్కువగా ఉంచగలిగితే దశాబ్దాల పాటు కిడ్నీ పనితీరును కాపాడుకోవచ్చు" అని డా. గోపాలుని తెలిపారు. ఈ వ్యాధి చికిత్సలో రక్తపోటును కట్టడి చేయడం, ఉప్పు తగ్గించడం, జీవనశైలి మార్పులు వంటి మద్దతు చికిత్సలు కీలకంగా ఉన్నాయి. ఇవి తొందరగా అమల్లోకి వస్తే వ్యాధి పురోగతిని సుమారు 50 శాతం వరకు తగ్గించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో భారతదేశంలో విస్తృతంగా అందుబాటులోకి వచ్చిన ఎస్‌జీఎల్‌టీ%-%2 ఇన్హిబిటర్లు డయాబెటిస్ లేని రోగులకూ ప్రయోజనకరంగా ఉండి, కిడ్నీ వ్యాధి పురోగతిని దాదాపు 30 శాతం వరకు తగ్గిస్తున్నాయి. గుండె ఆరోగ్యానికీ ఇవి మేలు చేస్తాయని తెలిపారు. అధిక ప్రమాదంలో ఉన్న రోగులకు టార్గెటెడ్ రిలీస్ బుడెసోనైడ్ మరో ముఖ్యమైన పురోగతిగా నిలుస్తోంది. అసాధారణ ఐజీఏ ఉత్పత్తి జరిగే పేగు స్థాయిలో పనిచేసే ఈ ఔషధం, సంప్రదాయ స్టెరాయిడ్లతో పోలిస్తే తక్కువ దుష్ప్రభావాలతో ప్రోటీన్యూరియాను 30%-%40 శాతం వరకు తగ్గిస్తుందని చెప్పారు. భవిష్యత్తులో ఇప్టాకోపాన్, సైబెప్రెన్లిమాబ్ వంటి కొత్త ఔషధాలు అధునాతన క్లినికల్ పరీక్షల్లో ఉండగా, ఇవి వ్యాధి మూలకారణాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రోటీన్యూరియాను 40%-%50 శాతం వరకు తగ్గించే అవకాశం ఉందని వైద్య నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భారతదేశంలో ఇగానెఫ్రోపతి భవిష్యత్తు పూర్తిగా మారిపోయింది. తొందరగా గుర్తించడం, క్రమం తప్పకుండా మూత్ర పరీక్షలు చేయించుకోవడం, ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉండడం వల్ల ఇది ఇక నిరాశకరమైన వ్యాధి కాదు. చాలా మంది రోగులు పూర్తిస్థాయిలో సాధారణ జీవితం గడుపుతూ తమ కిడ్నీలను సంవత్సరాల పాటు రక్షించుకోవచ్చు" అని డా. సీరపాణి గోపాలుని తెలిపారు.

# పులిమామిడి రాజు పుట్టినరోజు వేడుకలు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

అనగా ప్రజల మనిషి రాజు అని, సుహాస్ ప్రాజెక్ట్స్ బిల్డింగ్ ట్రస్ట్ క్రియేటింగ్ ఎక్సలెన్సు చైర్మన్ శ్రీమతి. శ్రీ. సామినేని అంజలి మరియు కృష్ణ అన్నారు. పులిమామిడి రాజు జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ పట్టణంలో సోమవారం రోజున సుహాస్ ప్రాజెక్ట్స్ అధినేత అంజలి కృష్ణగారి ఆధ్వర్యంలో వారి మిత్రబృందంతో కలిసి సుహాస్ ప్రాజెక్ట్స్ ఆఫీసు నందు పులిమామిడి రాజును స్టాఫ్ అందరూ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందించి పి.ఎం.ఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి రాజుతో కేక్ కట్ చేహించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ఇట్టి సందర్భంగా అంజలిగారు మాట్లాడుతూ పులిమామిడి రాజు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని, వారు ప్రజలకు రానున్న రోజులలో పి.ఎం.ఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు మరింత సేవాకార్యక్రమాలను అందించాలని, వారికున్న మంచి మనసు ఏమిటంటే పేదవారిని చూడగానే చలించే మనస్తత్వం ఉండడం సంగారెడ్డి జిల్లాలోనే ఎవ్వరికి ఉండకపోవచ్చని, అలాంటి వారు సంగారెడ్డి ప్రజలకు దొరకడం వారి అదృష్టమన్నారు. రాబోయే రోజుల్లో వారి ఆశయం సంగారెడ్డి నియోజక వర్గం ఎమ్మెల్యేగా గెలవడం. వారి కోరికను ఆభగవంతుడు వారికి ప్రసాదించాలని మా అందరి తరపున ప్రార్థిస్తామన్నారు. పులిమామిడి రాజు చేసే మంచి పనిలో మేమందరం ఆయనకు వెన్నంటూ ఉంటామని వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఇట్టి మంచి పనికి మా సుహాస్ ప్రాజెక్ట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో మహేందర్, యాదయ్య, ప్రసాద్, నకుల్, రాగం అనిల్, సోమ శంకర్ పాల్గొన్నారు.

## మండలవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లు వీరే

**రాయకోడ్, సూర్య మేజర్ న్యూస**

14వ తేదీ ఆదివారం నాడు జరిగిన రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రాయికోడ్ మండలంలోని గ్రామాల వారిగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు రాయికోడ్ బలమ్మోళ్ల రాధాతుకారం, రాజశేఖర్ గౌడ్ ( కుస్నూర్ ఏకగ్రీవం)రమాదేవి(ధర్మపూర్),రామారావు(దౌల్తాబాద్),అబిబాబి(మటూర్),లక్ష్మణ్ రావు పాటిల్ (మొరగ్గ ),అశ్విని సంగమేశ్వర్ పాటిల్ (మహ్మదాపూర్),లక్ష్మణ్(మహాబాత్ పూర్),చరణ్ కుమార్ (అల్లపూర్),మల్లమ్మ(కోదూరు),తిరుమల నవీన్ కుమార్ (జాంబిగి కె), గురుదాస్(నగ్వార్),విజయలక్ష్మినరేష్(ఖంజమాల్ పూర్),నర్సింలు(హుల్గెరా),మొగులయ్య(ఇందూర్),వై.నర్సింలు (శంశోద్దీన్ పూర్),శాభానానాజ్ (మామిడి పల్లి),రాధిక(నల్లంపల్లి),ఈశ్వరమ్మ (ఎనికేపల్లి),నాగేశ్వరరావు(షాపూర్),నవనీత(నాగన్ పల్లి), పెద్దగొల్లలక్ష్మీ (ఔరంగానగర్),మారుతి(సిరూర్),మనోహర్ పాటిల్(పంపాడ్),తమ్మలిరాజు(ఇటికేపల్లి),శ్రావణినిరంజన్(సింగీతం),కాశీ బస్వరాజ్ పాటిల్(రాయిపల్లి సి),తుల్జమ్మ హన్మంతు (హస్నాబాద్),సంగారెడ్డి(యూసుఫ్ పూర్),గట్లోళ్ల మమత(సంగపూర్),కాపు ఊర్మిళశ్రీనివాస్ రెడ్డి(కర్చల్),కీ,, శే,,-చాల్కి రాజు(పిప్పడ్ పల్లి) అభ్యర్థులు గెలుపొందారు.

# భగవంతుడి బిడ్డలు ఎల్లప్పుడూ మంచి పనులే చేయాలి



## మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**

భగవంతుడి బిడ్డలమైన మనం ఎల్లప్పుడూ మంచి పనులు చేస్తూ జీవించాలని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం బొల్లారం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యునైటెడ్ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం పాస్టర్లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ.... ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమన్నారు. లోకరక్షకుడి బిడ్డలమైన మనమందరం సదా మంచి పనులు చేస్తూ జీవించాలని సూచించారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఏసుక్రీస్తు జీవిత గాధలను తెలుపుతూ విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జోసెఫ్, శంకర్, జయరాజ్, అబ్రహం, డేవిడ్, మోహన్, ప్రవీణ్, శామ్యూల్, క్రైస్తవ మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## నాగ్వర్ గ్రామ నూతన పాలకవర్గానికి మంత్రి అభినందనలు

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని నాగ్వర్ గ్రామం రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 14న జరిగిన ఎన్నికల్లో మండలంలోని నాగ్వర్ గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన నూతన సర్పంచ్ గురుదాస్ ఉప సర్పంచ్ రాయిపల్లి పాండు వార్డు సభ్యులు కార్యకర్తలు కలిసి మంగళవారం నాడు సంగారెడ్డిలోని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా గారి నివాసంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈయొక్క కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య సర్పంచ్ గురుదాస్ ఉప సర్పంచ్ రాయిపల్లి పాండు మరియు గ్రామ నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్స్ యువ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## పెద్దగోపులారం గ్రామ నూతన పాలకవర్గానిక మంత్రి అభినందనలు

**మునిపల్లి మేజర్ న్యూస్ :-**




రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 14న జరిగిన ఎన్నికల్లో మండలంలోని పెద్దగోపులారం గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన నూతన సర్పంచ్ బుడ్డ మల్లేశం, ఉప సర్పంచ్ బుర్కల లలిత, వార్డు సభ్యులు మంగళవారం నాడు సంగారెడ్డిలోని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎంపీపీ బుర్కల పాండు . మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ డైరెక్టర్లు అమరేశ్వర్, బేగరి రామయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్కల రాజు, వార్డు సభ్యులు జయమ్మ, గోపాల్ శ్రీధర్, సంతోష, నాయకులు పిల్లోడి మల్లన్న, జానీ మియా, షరీఫ్, వెంకటేశం, మల్లన్న, నరేందర్ చారి, మోహన్, కృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడికుంద గ్రామ సర్పంచ్ గా నాలచెరు చంద్రకళ కచూరావు

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని మేడికుంద గ్రామ సర్పంచ్ గా ఘనంగా విజయం సాధించారు 389 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించడం విశేషం నాకు ఓటేసి గెలిపించిన మేడికుంద గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్దే తన ప్రధాన లక్షమని స్పష్టం చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి పూర్తి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు మా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని వారు తెలిపారు

## నాగ్వర్ గ్రామ సర్పంచ్ గా గురుదాస్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని నాగ్వర్ గ్రామ సర్పంచ్ గా గురుదాస్ ఘనంగా విజయం సాధించారు 196 ఓట్ల మెజా రిటీతో ఆయన విజయం సాధించడం జరిగింది అని తెలిపారు నాకు ఓటేసి గెలిపించిన నాగ్వర్ గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామ అభివృద్దే తన ప్రధాన లక్షమని స్పష్టం చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి పూర్తి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు మా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని ఆయన తెలిపారు